# ఎనిమిది గంటలు




ఆ గడియారం ఎప్పుడెక్కడ కనబడింది? ఆ వివరాలకోసం తడుముతాడు తుంటున్న అతని స్మృతుల వస్త్రాంట్లో విచిత్ర మయిన అడ్డంకి ఏదో గడిబిడి చేస్తున్నది.

అంతలోనే ఆకస్మాత్తుగా అతని సొంత గడియారం టంగు టంగుమని అయిదు గంటలు కొట్టింది. స్టార్క్ మేనార్డ్ ఆ గంటలొకటొకటే యాంత్రి కంగా లెక్కపెట్టాడు. అవి అన్నీ లోపలి ప్రతిధ్వనులతో స్పష్టంగా ఖంగుఖంగు

స్టార్క్ మేనార్డ్‌కు ఆ గడియారం యథార్థమే. ఆ పళ్ళ విరుగుడు చేవ గడియారాని కాధారమయిన బల్ల, అఖరికి సుపరిచితమే. తాను దాని నెక్కడో ఆ వెండిపూత అంకెలు, చెక్కని శిల్ప విచిత్రమయిన ఆ నాలుగంకెల మూనా దృష్టికి కట్టినట్లు చూసిన వాటి అలంకారాలతో తళతళ లాడుతున్న ఆ తా పింతకుముందు చూసినదే! అయితే

మని మారు మ్రోగాయి. ఆ ధ్వనుల నుండి అతని చెవి రవంత వెనుదిరిగింది.

అంతలోనే ఆ రెండవ గడియారం గంటల సవ్వడి వినిపించింది. దానిలో అంతటి నిశితత్వంగాని, అంతటి విస్పష్టత గాని, అలోహ ప్రతిధ్వనిగాని స్ఫురించలేదు. ఆ ఘంటాధ్వనులన్నీ మంద్రమంద్రంగా, మనోజ్ఞంగా కొనసాగాయి. చిట్టచివర సంగీతంజిలిబిలి స్వనం వినిపించింది. పైగా ఆ కొట్టిన గంటలన్నీ కలిసి ఎనిమిది!

స్టర్జ్ మేజాముందు కూర్చుని పుస్తకం తెరిచి, తోచినట్టు పుటలు తిరగవేశాడు. 'ఒక వేళ ఇదేకనక కట్టెదట జరిగిన కనికట్టయితే స్పష్టంగా సాగిపోయిన కనికట్టన్న మాట! లేకపోతే ఒకవేళ ఎవరన్నా నా మెదడు మీద కనికట్టు ప్రయోగించారా? లేక ఒకవేళ నామీద నేనే కనికట్టు కట్టుకున్నానా?'

అతని చూపులు తిరిగి పుటలమీద పడింది. ఆ పుస్తకంలో భాష మధ్య యుగం నాటి లాటిన్ భాష కాదు. అతి పురాతన మయిన గ్రీసు భాష. ఆ పుటలో కనిపించినవన్నీ హెక్సామీటరులు. కాని అవి హోమరు కవి సంప్రదాయానికి చెందినవి కావు. అక్షరాలెంతో స్పష్టంగా కనిపించడమే కాక, వాని వ్యంగ్యం తేలికగా బోధపడుతున్నది.

''అమరులయిన దివ్య లెల్లవేళల భూతలిమీద సంచరిస్తూనే ఉంటారు. తలవని తలంపుగా మర్త్యుల నివాసాలలో ప్రవేశిస్తూంటారు. వారిని గుర్తించగలిగిన శక్తి చాలా అరుదుగా ఉంటుంది. గుర్తించినా వారి మారువేషాలు పసికట్టడం మరింత అరుదుగా జరుగుతుంది.''

మళ్ళీ ఏదో కనికట్టే! ఆ ప్రాచీనాధ్యాత్మిక వేత్త భావనామయ మయిన కవిత్వ వస్తువు చాలా సుసూక్ష్మము! కాని వ్యక్తీకరణంలో మాత్రం అది చాలా మోటుగా పరిణమించింది. అంతేకాదు. చాలా గజిబిజిగా, అయోమయంగా కూడా రూపొందింది. అది మొట్టమొదటినించి, చివరదాకా వంకర టింకర లాటిన్ భాషలోనే కొనసాగింది. అంతేగాని, ఎక్కడ గ్రీకు భాషగా గాని, కవితగాగాని పరిణమించ లేదు. ఆ రచన ఇంకా ఇలాగ కొనసాగింది.

''మనుష్యులు కూడా పట్ట పగటి వేళ వేరొక వేషంలోనే నివసిస్తున్నారు. జననం మొదలుకొని, మరణం వరకు వారి ముసుగు లొలగడం నీ వెన్నడు గమనించలేవు! ఓ పెనిలోప్! ఒక్కమారయినా నీవు నీలోని భయంకర పిశాచాన్ని గమనించావా?''

అషట్పాద కవిత అంతటితో ఆగిపోయింది. మరుక్షణంలోనే ఆ పుస్తకంలోని భౌతిక స్వరూపంతో అపుట, దానిలోని అక్షరాలు కనిపించాయి. తిరిగి అతని శ్రుతి కుహరంలో అతి విచిత్రమయిన, అవాస్తవికమయిన ఆ గడియారం గంటల సవ్వడి జిలిబిలిగా, మనోజ్ఞంగా,మంద్రంగా చక్కని సమ్మేళనాత్మకంగా, స్పష్టంగా మారుమ్రోగింది! తిరిగి క్రమక్రమంగా వినిపించిన గంటల సంఖ్య కూడా ఎనిమిదే!

స్టర్జ్ మేనార్డ్ లేచి నిలుచున్నాడు. మరి కొంతసే పలాగే లేచి ఉండి, తిరిగి విస్పష్టమైన హెచ్చరిక గుర్తు కోసం నిరీక్షించాడు. దానికొక కారణం కూడా లేకపోలేదు. తన కిప్పుడొక అత్యద్భుతమయిన మానసిక స్థితి కలిగిందని, ఇక ఎన్నటికి మరిచిపోలేని అనుభూతి ఏదో కలగగలదని కూడా అతని కనిపించింది. స్టర్జ్ మేనార్డ్ నిరీక్షణ విఫలం కాలేదు. తిరిగి ఆ గంట లెనిమిది అలాగే వినిపించాయి!

కాని, ఇప్పుడు బాగా అలవాటుపడిన ఆ మంద్ర మంద్ర మనోజ్ఞ ఘంటాస్వనం లోలోపలినుండి ఒక స్త్రీ తన్నుద్దేశించి ఆర్తనాదంతో గొంతెత్తి ఆహ్వానిస్తున్నట్టు వినిపించింది. ఆ ఘంటాధ్వని, ఆ స్త్రీ ఆర్త నాదము—ఆంగ్లదేశానికి, ఆ భూమిలో పుట్టుకకు సంబంధించిన వేనా? లేక, పురాతన మయిన అనుభూతి ఏదో ఆ నిస్వనాల ధోరణిలో తన్ను మాటిమాటికి కవ్విస్తున్నదా? లేక, తిరిగితిరిగి పట్టుపట్టి ప్రాధేయపడుతూ పిలుస్తూ, చాలాకాలం క్రితం తాను విస్మరించి విడిచిపెట్టిన ఒక వ్యక్తి రూపం తిరిగి జ్ఞప్తికి తెచ్చుకోవలసిందని బ్రతిమాలుకుంటున్నదా?

ఆ వ్యక్తి పేరు మును పెప్పుడో తనకు బాగుగా గుర్తున్నా, ఇప్పుడది అంతా పూర్తిగా మరిచి పోయాడు. ఏది ఏమయినా ఆ గొంతు సవ్వడి అతని కెంతో సన్నిహిత మయినది! అది హృదయ తంత్రులు లొక్కమారుగా తీవ్రాఘాతంతో కదిలించి వేసింది! ఆటు పిమ్మట ఎనిమిదవ గంట మారుమ్రోగిన మరుక్షణంలోనే దూరదూరంనించి వస్తున్నట్టు ఒక పేలుడు ధ్వని వినిపించింది! అవును! మరి సందేహం లేదు! అది నేటి కాలపు రివాల్వర్ పెద్దగా పేలిన ప్రతిస్వనమే!

నెగడిపక్కనించి లేచి నిలుచున్న స్టర్జ్ మేనార్డ్, గదిలోనించి ఇవతలికి వచ్చాడు. మెట్లు దిగాడు. ఓవర్‌కోటు తొడుక్కుని, హాట్ పెట్టుకుని తన భవంతి వీధి గుమ్మం వైపు సాగిపోయాడు. అప్పు డతనికి ఎక్కడికి వెళ్ళాలో, ఏమి చెయ్యాలో స్పష్టంగా తెలియదు. కాని, ఏది ఏమయినా ఏదో ఒకటి చేసి తీరాలని అనిపించింది. ఆపైన అతనికి తన దుస్తుల అలమారు సొరుగులో ఉన్న రివాల్వర్ సంగతి మరిచిపోయినట్టు స్ఫురించింది.

తిరిగి మెట్లెక్కి పైకి వెళ్ళాడు. రివాల్వరు తీసుకుని తూటాలు దట్టించాడు. అది పాంట్ కుడి జేబులో పెట్టుకున్నాడు. అదే జేబులో తన భవంతి తాళాలు రెండున్నాయని సంతృప్తి పడ్డాడు. తిరిగి మెట్లు దిగాడు. చుట్టూరా దట్టంగా కమ్ముకున్న లండన్ పొగమంచులోకి నడిచాడు. అది తేమగా తగిలి మాటిమాటికి ఉక్కిరిబిక్కిరి చేసింది. అడుగు సాగడానికే వీలు లేనంత దట్టంగా కమ్ముకున్న దా పొగమంచు!

స్టర్జ్ మేనార్డ్‌కు కేవలం స్మృతిలో తప్ప వేరొక చోట ఉనికి లేనట్టున్న ప్రపంచంలో ప్రవేశించిన ట్టనిపించింది. వీధిలో రాకపోకల వేగ మెక్కడ కాన రాలేదు. అప్పుడప్పుడు ఒకొక్క బండి వాడు మాత్రమే గొంతెత్తి అరుస్తూ, తన బండి జాగ్రత్తగా ముమ్మందుకు సాగిపోయేటట్టు చూస్తున్నాడు. మేనార్డ్‌కు తన చుట్టూరా గాని, ఎదురుగా గాని, ఏమి కనిపించడం లేదు. కాని, అప్పుడప్పుడు ఒక కోరడి, దీపస్తంభము అతనిమీద పొడవయిన నీడలు ప్రసరింపజేశాయి. అలాగే ఒకసారి ఒక చిన్న గోడ అతని కోటు అంచులకు రాసుకున్నది. అయితే, పాదాల కింది కాలిబాటమాత్రం అతనికి స్పష్టంగా తగులుతూనే ఉంది. కనకనే దారి తప్పడాని కెక్కడ ఆస్కారం లేదని అనుకున్నాడు. ఆయా ఇంద్రియాల కన్న, ఆయా జ్ఞాపకాల కన్న బలీయమయినదే అతని కానమయంలో మార్గదర్శక మయింది.

స్టర్జ్ మేనార్డ్ రోడ్డు దాటి, హైడ్ పార్క్ గేటులో ప్రవేశించాడు. దట్టంగా పొగమంచు కమ్ముకోవడం వల్ల కంటి కానని బట్టబయలునుండి తిన్నగా మున్ముందుకు సాగిపోయాడు. ఆపైన మార్బుల్ ఆర్చ్ దాటిపోయాడు. కాని, ఆక్స్‌ఫర్డ్ వీథిలో ప్రవేశించి మొట్టమొదటగా తటపటాయించాడు.

అతనికి ఆత్మీయు లయిన స్త్రీలు ఇద్దరున్నారు. వారిలో ఎవ్వరు మరణించినా అతని జీవితంలో సగం భాగం శూన్య మయిపోయినట్టే! ఇప్పుడు వారిలో ఎవరి దగ్గిరికి వెళ్ళాలి? ఆ సమయంలో అతని అంతర్యమో, లేక దానిలోని వేరొక అంతర్యమో ఒక నిర్ణయానికి వచ్చింది.

నిజాని కీ నిర్ణయాలన్నీ అనవసరమే. స్టర్జ్ మేనార్డ్‌కు తన చెల్లెలు ఇమోజన్ దగ్గిరికి వెళ్ళవలసినంత అవసరమేమి లేదు. ఆమె పినతండ్రి ఇంట ఉంటున్నది. అన్ని విధాలయిన సౌకర్యాలు, సంరక్షణలు — అన్ని అనుకున్నట్టే ఇమోజన్‌కి జరిగిపోతాయి. ఏవిధమయిన చీకు, చింతలేకుండా పొద్దస్తమానము ఆమె జీవితం అంతా అక్కడ హాయిగా గడిచిపోతుంది. కాని, రెనీ! రెనీ! రెనీ జీవితమే వేరు!

తన కలవాటయిన పద్ధతిలో మున్ముందుకు సాగిపోయాడు స్టర్జ్ మేనార్డ్. అలాగ అడుగులు వేస్తూంటే అతని కొక సంగతి గుర్తువచ్చింది. ఆనా డక్కడికి వచ్చి తన్ను కలుసుకోవద్దని రెనీ స్పష్టంగా చెప్పింది. ఆమె గత జీవితానికి సంబంధించిన సజీవ సంస్మృతి ఏదో సమీపిస్తున్నట్టున్నది. అటువంటి వ్యక్తిని స్టర్జ్ మేనార్డ్ కలుసుకోవడం రెనీ కిష్టంలేదు. అదే సంగతి ఆమె తన కలవాటయిన ధోరణిలోఅతనితోచెప్పింది. స్టర్జ్ మేనార్డ్ ఆవేళ అక్కడికి పోవడానికి వీలులేదు.

దానికి సంబంధించిన వివరాలేవి అతడడగలేదు. మొట్టమొదటగా రెనీని కలుసుకున్నప్పటినుండి ఆమె గత జీవితాన్ని గురించి స్టర్జ్ మేనార్డ్ ఎన్నడు ఆరా తియ్యలేదు. రెనీ బోర్‌గార్డ్ తన జీవితం సర్వస్వం యావత్తు మేనార్డ్ ముందు సమర్పించింది. అయినా ఆమె గత జీవితం అతని కొక అగమ్య గోచర మయిన శూన్యంగానే ఉండిపోయింది. ఆ శూన్యంలో అసాధారణమయిన సంఘటన లేవయినా జరిగి ఉండవచ్చును. గొప్ప అపాయా లేవయినా సంభవించి ఉండవచ్చును.

వెనక తా మిద్దరు విడిపోయేటప్పుడు ఆమె వీడ్కోలు కౌగలింత విపరీతమైన ఆవేశంతో గజగజ వణికింది. అవ్యక్త

---

ఇనుమును మెత్తబరుస్తుంది అగ్ని; మానవ హృదయాన్ని సున్నితంచేస్తుంది విషాదం. కాని, రెండూ పూర్వపు గట్టిదనానికే తిరోగమిస్తాయి.

—ఆస్టిన్ ఓ మాలె

మయిన ఉద్వేగంలో మాట తడబడింది. ఇప్పుడతనికి అది అంతా జ్ఞప్తికి వచ్చింది. తాను కూడా ఉద్వేగంతో తలమునక లవుతున్నా, ఏమాత్రము గమనించ వచ్చే ఆమె ధోరణి పూర్తిగా గ్రహించు కున్నాడు స్టర్జ్ మేనార్డ్.

అతని మనస్సులో ఒక భాగం మాత్రమే ఆ సంగతి గమనించింది. కాని దాని కారణంమాత్రం సాధారణ పరిస్థితుల పరిధికోసే ఉన్నట్టు అతని మనస్సు భావించింది. అసాధారణమయిన కారణమేదో ఆశ్చర్యం కలిగించేదాకా, మానవులు సహజంగా అలాగే ఆలోచిస్తూ ఆయా కార్యాలేవో చక్కబెట్టు కుంటూంటారు. అంతేగాని ఆ అసాధారణ కారణం మాసే తలపెట్టరు! మేనార్డ్ వ్యవహారంలో కూడా సరిగా అదేవిధంగా జరిగింది.

అతడొక నలుచదరం ప్రదేశంలో ప్రవేశించి, రెనీ నివసిస్తున్న గృహం చేరుకున్నాడు. కోటు జేబులో ఉన్న ఒక తాళం చెవితో తలుపు తీశాడు. కోటు, హాటు వంకెకు తగిలించి, నలుగురు కూర్చునే గదివైపు నడిచాడు. ఇంచుమించుగా ఇరవైఏళ్లున్న ఒక యువతి అతనిని చూస్తూనే లేచి, ఆ గది గుమ్మాని కెదురుగా నిలుచున్నది.

ఆమె ముఖం ప్రశాంతంగా ఉన్నా పాలిపోయింది. కుర్చీ మీద ఉన్న చెయ్యి దానిమీద గట్టిగా ఆనుకున్నది. ముస్ముందుకు రాబోతున్న ఆమె వైఖరి బాగా గడ్డకట్టుకు పోయినట్టున్నది. రెనీలో ఆ ధోరణిని బట్టి విపరీత భావావేశంతోబాటొక గొప్ప నిరీక్షణ స్ఫురించింది. కాని మేనార్డ్ కంటబడగానే ఆమె ముఖం రవంత ఎర్రబడింది. కుర్చీ మీది చేతి గట్టి పట్టు కొంత సడలింది.

రెనీ బోర్నెనార్డ్ ఫ్రాన్సు దక్షిణతీర ప్రాంతంలో జన్మించింది. సొగసయిన అవయవాల పొందిక, చెంగు చెంగున ముస్ముందు కురికే చలాకీతనము, చకచక సాగిపోయే మాటల తీరు, స్వభావము సహజంగా ఆమె కమరిన పెట్టని సొమ్ములు. పరిపక్వమయిన ఆమె మనోహర శరీర శోభ, ఉల్లాస భరితమయిన తీవి, కెంపెదవుల కదలిక, చిరునవ్వులు చిందించే నీలి నేత్రాలు — జీవితంలో ఘన విజయము, సంతోష సౌఖ్యాలు, ప్రేమ చేజిక్కించుకోవాలని అడుగడుగునా, విపరీతంగా ఆత్రపడుతూం టాయి. కాని అజేయమయిన ఆనంద జ్యోతి తళతళలాడే ఆమె కనుదోయిలో ఇప్పుడు విపరీతమైన ఘోరనైరాశ్యం నీడ అలముకున్నాయి. అవి ఆ నేత్ర ద్వయి సహజ సౌందర్యం రూపుమాపి వేస్తున్నాయి.

సందేహం లేదు! ఏదో పూర్వ గాథ, దాని ననుసరించిన వర్తమానాలు రెనీని వెంటాడుతున్నాయి. ఆ దుర్విధికాక పోయినా, ఆమె స్వభావం మాత్రం భూత వర్తమానాల కొక భవిష్యత్తు కావాలని గట్టిగా కోరుకుంటున్నది.

"స్టర్జ్!" అని ఆశ్చర్యపడుతూ ఆమె ఒక అడుగు ముందుకు వేసింది. అతడు నెగడివైపు నడిచి రెనీ చెయ్యి అందుకున్నాడు.

"తిరిగి పోవడానికి వీలులేనంత సమీపంగా ఇప్పటికి వచ్చినంతవరకు నీవు రావద్దని చెప్పినమాట జ్ఞప్తికి రాలేదు. దీనికి పొగమంచు కూడా తోడు పడింది. వెనక్కి తిరిగి పోవడం దిగులుగా అనిపించింది. అంతలోనే నీ విక్కడ కనిపించావు."

"నీ మాటల మరిచి పోలేసింది కాదు!" అని, అతని రాక కెంతో సంతోషిస్తూ, ఆమె అలవోకగా నవ్వింది.

అంతలోనే నవ్వు లొలకబోస్తున్న ఆమె కళ్లల్లో నల్లని నీడ లాక్రమించు కున్నాయి.

"మరి నీ వింక తిరిగి వెళ్లక తప్పదు స్టర్జ్! అయితే ఇప్పుడే కాదనుకో! ఒక పావు గంటలో తిరిగి వెళ్లాలి! అంత వరకు ఇక్కడ ఉండవచ్చునులే!"

క్రీగంటిలో ఆమె గోడ గడియారం వైపు చూచింది. అతని కనుదోయి ఆమె చూపులవైపే సాగిపోయింది. తెల్లని ముఖంతో, వెండిపూత అక్షరాలతో, సుస్థిరంగా మేజామీద ఆనుకున్న ఆదే వెనకటి గడియారం తిరిగి అతని కెదురుగా సాక్షాత్కరించింది. దాని నాలుగవ అంకె సమీపంగా నిలిచిన నాలుగు నిలువు గీతలతో రూపొందించినదే! జ్ఞాపకశక్తి తన్నావిధంగా కించురిస్తున్నదని అనుకో గానే అతని పెదవులపై చిరునవ్వు మొలకెత్తింది. దాని అంకెలు సరిగ్గా ఆరు గంటల అయిదు నిమిషా లయి నట్టు సూచించాయి.

"అయితే నేనొకసారి ఇమోజెన్ దగ్గరికి వెడతాను" అని అన్నా డతడు ఖచ్చితంగా తన ఆలోచన బయటపెట్టి.

ఆమె అతనికేసి చూసి, గోడ గడియారం మీదికి దృష్టి మరలించింది. తిరిగి స్టర్జ్ వైపు వాలి ఆవేశంతో గొంతు హెచ్చించింది.

"సరిగ్గా ఎనిమిది గంట లయ్యేసరికి నీ విక్కడికి వచ్చి, నాతో కలిసి విందార గించాలి. రాచెల్ మన కిద్దరికి వడ్డిస్తుంది."

కాని అంతలోనే ఆమె తాను చేసిన దానికి పశ్చాత్తాన పడుతున్నట్టు కొంచెం వెనక్కి తగ్గింది.

'ఎనిమిది! అనును! తన పని ముగించుకున్నాక, తానామెతో కలిసి విందారగిస్తాడు. అదే ముస్ముందుగా చేసిన ఏర్పాటుగా కనిపిస్తున్నది. అయితే, ఆ ఏర్పా టామెది కాదు. మరి ఎవరిది? తన లోపల అణిగిమణిగి ఉన్న భీకర పిశాచానిదే కాబోలు! లేక లోపల, వెలుపల విహరిస్తున్న దేవతలే ఈ ఏర్పాటు చేసి ఉంటారు!' తను సంభాషణ ఎన్నడు అంత సాధారణంగా, అంత ఉద్విగ్నంగా కొనసాగలేదని అతని కనిపించింది.

మరి కొంతసేపటి వరకు వారిద్దరు అలాగే కూర్చుని కబుర్లు చెప్పు కున్నారు. ఆరు ఇరవై నిమిషాలకు స్టర్జ్ లేచాడు. రెనీ దగ్గిర సెలవు తీసుకుని పొగమంచులోకి నడిచి వెళ్లాడు. గుమ్మం దాకా ఆమె అతని ననుసరించింది. ఆవేశంతో చలించిపోతూ ఓవర్ కోటు తొడుక్కోడానికి అతనికి సాయపడింది. స్టర్జ్ బయలుదేరబోతూంటే అతన్ని కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నది. అయితే, అంత గాఢంగా గుండె కద్దుకో లేదు.

అతని కామె ఆశ్లేషంలో సుస్థిర ప్రశాంతత మాత్రమే స్ఫురించింది. సరిగా ఆదే సమయంలో ఆమె ఏదో దైవికమయిన నిశ్చయానికి వచ్చి వేసినట్టుగా ఆ కౌగిలింతలో వ్యక్తమయింది.

"ఎనిమిదింటికి తిరిగి వచ్చి వేస్తాను" అన్నా డతడు నెమ్మదిగా.

ఆమె కౌగిలి స్వీకరించినా, తిరిగి అతడు రెనీని గుండె కద్దుకోలేదు.

'సరిగ్గా ఎనిమిది! అప్పుడు! అంతకు ముందే రావాలి.' కాని అతడా మాట ఆమెతో చెప్పలేదు. బాగా తెలియిడి, చేసినయినా లక్ష్యపెట్టని నిర్మలమయిన మనస్సుతో పొగమంచులోనించి తన పిన తండ్రి గృహంవైపు సాగిపోయాడు. ఆ సమయంలో అతని మనస్సులో అచంచలమయిన సుస్థిరత పాదుకున్నది. మరికొంతసేపటి కా ఇల్లు చేరుకున్నాడు స్టర్జ్ మేనార్డ్.

అది బాగా కలవా రున్న ప్రాంతం. ఇంటిలో అడుగు పెట్టగానే నౌకరొకడు లోపలి కాహ్వానించాడు. సర్ జాన్ ఇంట్లో లేడు. కాని ఇమోజెన్ మేనార్డ్ మాత్రం ఇంటివద్దనే ఉన్నది. ఆ పైన ఒక గంటవరకు ప్రశాంతంగానే, కులాసాగానే గడిపాడు మేనార్డ్. అతని వెళ్లారి సంభాషణ అంతా బ్రతుకు పైపై వ్యవహారాలను గురించి కులాసాగా, సరదాగా సాగిపోయింది. విందులు, వినోదాలు, నాటకశాలలు, పుస్తకాలు, సంగీతము, చిత్తరువులు, మొదలయిన వెన్నో ఆమె సంభాషణలో దొర్లి పోయాయి. వాటి మధ్యమధ్యన రాజకీయాలు, కొంత మర్యాదగా సూచించిన ఇరుగు పొరుగులపై అపవాదులు కూడా ప్రవేశించాయి. ఆ సంభాషణలో స్టర్జ్ మేనార్డ్ తన బాహ్యాభ్యంతరాల మాటే పూర్తిగా మరిచిపోయాడు. [illegible]



సృష్టి

ఫోటో — కె. సరోజిని (చిత్తరంజన్)

కుండానే అతని హృదయం తేలికయి, సాధారణ ధోరణిలో పడింది. ఆ పైన మరో రెండు గంటలు గడిచిపోయింది.

అటు పిమ్మట ఇమోజిన్ మేనార్డ్ లేచి నిలబడింది.

"స్టర్జ్, పది నిమిషాలు తక్కువ ఎనిమిది! మరి, నేను వెళ్ళి దుస్తులు వేసుకోవాలి. నువ్విక్కడ భోజనం చెయ్యడం లేదన్న మాటేగా!"

మేనార్డ్ గడియారంకేసి చూశాడు! హృదయం స్తంభించింది. తొందరగా వెళ్ళి ద్వార సెలవు తీసుకున్నాడు. త్వరగా మెట్లు దిగాడు. కోటు, హాటు చేతో దొరక బుచ్చుకుని పొగమంచు లోకి దూసుకుపోయాడు. ఓవర్‌కోటు తొడుక్కుంటూనే తొందరగా ముమ్మందుకు సాగిపోయాడు. రివాల్వరు, తాళం చెవులు తన జేబులో భద్రంగా ఉన్నాయన్న సంగతి గట్టిగా గుర్తు చేసుకున్నాడు.

ఆ పైన పరిగెత్తడం ప్రారంభించాడు. ఆ తొందరలో తిరగవలసిన మలుపులు తిరగడం మరిచిపోయి, తీరా ఎనిమిది కొట్టిన తరవాతనే అక్కడికి వెళ్ళడం జరుగుతుందేమోనని చాలా భయపడ్డాడు. కాని, ఆవిధంగా మరిచిపోవడం అసంభవం! అది ఆరవ్మైలు పొడవున్న బట్టబయలు! అయితే, మరి తనలోని ఆ భీకర పిశాచం మాటేమిటి? కేవలం తానొక భవిష్యద్వాణి సజీవమూర్తి మాత్రమేనా? రెనీని సంరక్షించడానికి తానక్కడికి వెళ్ళడం లేదా?

స్టర్జ్ మేనార్డ్ రెనీ స్క్వేర్ వైపు తిరిగాడు. ఆమె భవంతిలోకి వెళ్ళి,

---

## హృదయం

ఒకసారి హృదయం ఆర్జించినదానిని ఎన్నడూ విసర్జించదు.

—హెచ్. డబ్ల్యు. బీచర్

---

మెట్లెక్కుతూంటే అతని ఆత్రత తొలగిపోయింది. ఎక్కడ చలించని సుస్థిర చిత్తంతో డ్రాయింగ్ రూమ్ తలుపు వైపు కదిలిపోయాడు. హాట్ ఒకమూలకు విసిరి వేశాడు. కాని, ఓవర్‌కోటు తీసి వెయ్యడానికేమాత్రము ప్రయత్నించలేదు. అతని చెయ్యి కోటు జేబులోనే ఉన్నది. రివాల్వర్ మొదటి మొన గట్టిగా పట్టుకున్నది.

తలుపు తెరిచే ఉన్నది. కాని, ఇంతకు ముమ్మ పెన్నడు లేని జపాన్ తెర దాని కడ్డంగా ఉన్నది. దానికొక మూలగా నిలుచుని స్టర్జ్ లోనికి చూశాడు. ఆ గది చాలా ప్రశాంతంగా ఉన్నది. కాని, దానిలో వ్యక్తుల ఉనికి లేకపోలేదు. నెగడికి ఎదురుగా ఉన్న దివానీకి ఒక చివర రెనీ నిలిచి ఉన్నది. ఆమె కెదురుగా నిలిచిన వ్యక్తి స్టర్జ్‌కి పరిచితుడు కాడు. అతడామె సమాధానం కోసం నిరీక్షిస్తున్నట్టున్నాడు. ఆమె ముఖ వైఖరి ప్రశాంతంగానే ఉన్నది. కాని, పాలిపోయినట్టు కనిపిస్తున్నది. మరి నోరు మెదపకూడదని నిశ్చయించుకున్నట్టున్నది. ఆ అపరిచిత వ్యక్తి వెనకవైపు సగం స్టర్జ్ కేసి తిరిగి ఉన్నది.

అతని ముఖం కూడా సగం వరకే కానవస్తున్నది. అయినా, ఆ ఆంగ్ల వ్యక్తి ఆ అపరిచితుని వైపుచూస్తూనే పట్టరాని ద్వేషంతో గజగజ వణికిపోయాడు. అయితే, తానిక చెయ్యవలసిన పని ఇదేనా? స్టర్జ్ రివాల్వర్ పైకి తీసి మీటమీద వేలు పెట్టాడు. ఆ పైన గోడ గడియారం కేసి చూశాడు. ఎనిమిదికింక నాలుగు నిమిషాలే మిగిలాయి. తిరిగి ఆ అపరిచిత వ్యక్తివైపు చూశాడు. అతని చేతిలో ఆ రివాల్వరు, ఆ మీట మీద అతని చెయ్యి అలాగే ఉన్నాయి. స్టర్జ్ మేనార్డ్ పెదవిపై చిరునవ్వు తరళించింది.

అంతలోనే ఆ అపరిచిత వ్యక్తి గొంతు వినిపించింది. అది దుఃఖోద్విగ్నంగా, సన్నగా భయంకరంగా ప్రతిధ్వనించింది.

"అయితే, ఇది ఇలాగే జరగవలసి ఉన్నది, ఇదాలీ! ఇది నీవే నిశ్చయించావు! కనక మరి నామీద అక్కస్సు పెంచుకోకు! దీని కింక మరో మార్గం లేదని నీ వెరుగుదువు గదా! నీ విక మరణించి తీరవలసిందే!"

ఇదాలీ అన్నది రెనీ రెండవ పేరని స్టర్జ్ మేనార్డ్ గ్రహించుకున్నాడు. కాని, తన్నా పేరుతో పిలవ వద్దని ఆమె ఎల్లప్పుడు చెబుతూనే ఉండేది. ఆ అపరిచిత వ్యక్తి సన్నని గొంతు సవ్వడి తిరిగి వినబడింది. జాలి తొణికిసలాడుతున్న దానిలో ఇప్పుడు జిజ్ఞాసామిళితమయిన ఉద్వేగం ప్రతిధ్వనించింది.

"పైగా ఇప్పుడు ఇది అంతా నా మీదికి తోసివేస్తున్నావా? నేను నిన్నెలాగ పెండ్లి చేసుకున్నానో, ఆ తరవాత నే నేమి చేశానో అది అంతా ఇప్పుడనవసరం! ప్రేమించిన వ్యక్తి ఏమి చేసినా చెయ్యవచ్చును! నేను నిన్ను ప్రేమించాను, ఇదాలీ! ప్రేమతో చెలగాటాలాడడం చాలా అపాయకరం! ఇదిగో, దానికి తార్కాణం నీ కిప్పుడే కనిపిస్తుంది!"

స్టర్జ్ ఆ కొత్త వ్యక్తి కేసిచూశాడు. అతని కా సమయంలో రెనీ కేమాత్రము అపాయం లేదనిపించింది. అంతేకాదు. బిర బిగుసుకుపోయిన సన్నని గొంతుతో హెచ్చరిస్తున్న ఆ హంతకుని కిక ఆయుర్దాయం మూడినదని విశ్వసించుకున్నాడు. శరీరంలో ప్రతి కండరంలోను, మెదడులో ప్రతి అణువులోను, స్టర్జ్ కాలని మీద ద్వేషజ్వాల చెలరేగింది! ఆ మూతన వ్యక్తి ప్రతి అవయవము తీవ్రంగా ఉప్పొంగి, దారుణ హంతకుని శక్తి సామర్థ్యాలతో గజగజ వణికిపోతున్నట్టు, హతమార్చి వెయ్యాలన్న నిజయోద్వేగంతో పెచ్చుపెరిగి పోతున్నట్టు గోచరించింది.

బయట అంతట పొగమంచు దట్టంగా అలముకున్నది. ఏమి పొగమంచు! ఆ మూతన వ్యక్తి ఆ పొగమంచులో రెనీ మృత శరీరాన్ని ఇట్టే మటుమాయం చెయ్యవచ్చును. నిజంగా అది చాలా చక్కని ఏర్పాటవుతుంది! భగవాను డొక్కొక్కప్పుడు గొప్ప చాకచక్యంతో తన పను లిట్టే నెరవేర్చుకుంటాడు! ఆ అహంకారంతో గల తీవ్రత్వానికి తనలో తానే నవ్వుకున్నాడు స్టర్జ్ మేనార్డ్. అయినా, దైవ నిర్ణయంలో అతని కాసమయంలో గట్టి నమ్మిక కుదిరింది. నిజమే, అది



ఆ దైవ కర్తవ్యము! అంతేగాని తన కర్తవ్యం కాదు. అయినా, అది తన విధి! అది ఇంతకుముందే నిర్ణీత మయి పోయింది! అయితే ఎప్పటినించి? అంతలోనే ఘోరావదున్ముఖుడయిన ఆ అపరిచిత వ్యక్తి గొంతు తిరిగి వినిపించింది.

"ఇంకా నీ కొక్క అవకాశం ఇస్తున్నాను, ఇదాలీ! సర్వదా నీ కొక్క అవకాశం ఇస్తూనే ఉన్నాను. మరి నాతో వస్తావా? నీవు నన్ను మోసగించావు! నీ శరీరంతో మోసగించావు! నీ హృదయంతో మోసగించావు! అయినా, నిన్ను మన్నిస్తున్నాను! నీవు నన్ను విడిచి వెళ్ళినందుకు మన్నిస్తున్నాను. అన్నీ మన్నిస్తున్నాను! నాతో రా, ఇదాలీ! లేకపోతే లేడీ ఇదాలీ మారిసన్, అదిగో ఎనిమిది కొట్టబోతున్నది! ఇక ఎనిమిదవ గంట కొట్టడం పూర్తికాగానే నేను నిన్ను కాల్చివేస్తాను! నా చేతితో ఆ భగవానుడే నిన్ను కాల్చివేస్తాడు! న్యాయ స్వరూపుడు, ప్రేమ స్వరూపుడు, ఆ భగవానుడే నిన్ను కాల్చివేస్తున్నాడు! ఆ న్యాయానికి, ప్రేమకు కూడా నీ వపచారం చేశావు! మరి నాతో వస్తావా?"

ఆమె రానన్నట్టుగా తల అడ్డంగా తిప్పింది. ఆ నూతన వ్యక్తి ముఖం మీద చీకటిఛాయ అలముకున్నాయి.

"అయితే, అంతా అయిపోయినట్టే మాటే! చేతులారా నీవే చేశావు! కనక నీ వింక మరణించక తప్పదు."

గట్టిగా అరిచా డా అపరిచిత వ్యక్తి. వెంటనే పిస్తోలు లేడీవైపు గురి పెట్టాడు. అతని వేలు మీటమూసింది. స్టర్క్ నిష్టంగా నిలుచుండిపోయాడు. ఎనిమిది కొట్టక ముందు ఏదీ జరగదు. సరిగా ఆవే క్షణం విధి నిర్ణీతము! ఒక్క క్షణానికంటూడా ఎవ్వరు విధి విధానం దాటిపోలేరు! తిరిగి ఆ నూతన వ్యక్తి అనుకున్నాడు.

"ఇదా! ఎనిమిది కొట్టడం పూర్తి అయ్యేదాకా రాదని అనుకోకు! ఇంకా అంతవరకు వ్యవధి మిగిలి ఉంది. నేను నిన్ను కాల్చివెయ్యగానే రాచెల్ పరిగెత్తుకు వస్తుంది. ఆమెనుకూడా కాల్చివేస్తాను! నిన్ను కాల్చివేసిన చప్పుడు రాచెల్ వినాలనే తలుపు తెరిచి ఉంచాను. ఇంగ్లండులో నా ఉనికి ఎవ్వరికి తెలుస్తుంది? నే నిక్కడినించి తిన్నగా మా దేశం వెళ్ళిపోతాను. అది మీ రిద్దరు చనిపోయిన తరవాతేగాని, అంతకుమునుపు కాదు సుమా! పొగమంచు చుట్టూరా దట్టంగా అలముకున్నది. ఈ పరిసరాలలో ఎక్కడ ఒక్క ప్రాణి లేదు! నేను నెమ్మదిగా నడిచి వెళ్ళిపోతాను. అది ఎవ్వరు చూడడంగాని, వినడంగాని జరగదు. భగవానుడు ప్రపంచం కళ్ళు రెండు గుడ్డివిగా చేసి, చెవులు రెండు వినబడకుండా చేసి వేశాడు! ఆ దైవమే ఈ ఏర్పాటు చేసి ఉండకపోతే దీని కింతటి పరిపూర్ణత రాదుసుమా!"



చిత్రం— [illegible] ([illegible] - 17)

తీవ్రాతి తీవ్రమయిన ఆవేశంతో స్టర్క్ పెదవిమీద చిరునవ్వు మొలకెత్తింది. ఒండొరులను ద్వేషిస్తున్న మానవుల కొకే విధమయిన మనోధోరణు లుండగలవని అతని కాసమయంలో అనిపించింది. కనకనే వా రలా పోరాడతారని కూడా అత డనుకున్నాడు. దీని కంతటికీ కారకు డా భగవానుడే అయితే, అతడు దుఃఖాంత రూపకరచనా శిల్పి కూడా అయి ఉండవచ్చునని, నాటక వ్యంగ్యంలో గల కవితా శక్తి లోతునా గుర్తెరిగిన వాడని కూడా గ్రహించుకున్నాడు.

ఆ నూతన వ్యక్తి ప్రతి చిన్న సంగతి చాలా జాగ్రత్తగా ఆలోచించాడు. తన పనికి, క్షేమానికి కావలిసిన ఏర్పాటు లన్నీ చక్కగా చేసుకున్నాడు. అయితే, అవి అన్నీ తనవింక చంపబోయేవ్యక్తికెంతో అనుకూలంగా ఉన్నాయనిగాని, ముమ్మందు కూడా ఉపయోగపడగలవనిగాని, అత డనుకోలేదు! ఈ సంఘటన అంతా ఇంతకుముందే జరిగిపోయిందని అతని కాక్షణంలో స్ఫురించింది. కాని, అది సంభవించినది ఇక్కడ కాదు. ఈ ఆంగ్ల దేశ పరిసరాలలో కాదు!

అంతలోనే అతడు చూస్తున్న గడియారం కప్పివేస్తూ ఆకుపచ్చని వస్త్రంతో పెద్ద వెలుగొక్కమారుగా కళ్ళెదుట గోచరించింది. అంతలోనే అది అతని ముమ్మందు కురికింది! పసిరి పచ్చని పచ్చిక, పచ్చని చెట్లు, పచ్చని రంగు అలముకున్న పణుగురాళ్ళు, అదే విధమయిన సాగరము! ఆ పచ్చిక మీద అధోముఖంగా పడి ఉన్న ఒక మనిషి కనిపించాడు! అతని వీపుమీద బాకుతో పొడిచిన హంతకు డలాగే ఆ వ్యక్తిని అదిమిపట్టుకున్నాడు. కొత్తగా చిందిన రక్తంతో అతని చేతి పైబాకుమీద ఎర్రని మరక లేర్పడ్డాయి.

ఒక నావ సముద్రం మీద తేలియాడు తున్నది. అక్కడి నించి తప్పించుకుని పోవడానికని హంతకు డుద్దేశించిన నావ అది. కాళ్ళు, చేతులు కట్టివేసిన ఒక యువతి దానిలో పడి ఉన్నది. స్టర్క్ మేనార్డుకు ఆయా ముఖాలన్నీ బాగా గుర్తువచ్చాయి. ఆపసిరి పచ్చిక మైదానం మీద తాను చచ్చి పడి ఉన్న సంగతి కూడా అతని కప్పుడు గుర్తు వచ్చింది. వేటికాలంలో నిర్మితమయి, విధి సంకల్పించిన ఆ తెల్లని గోడ గడియారమే ఆలనాటి ఆకుపచ్చని మధ్యధరా సాగరం తరువులలోనుండి విస్పష్టంగా కనిపించింది! ఆ పురాతన గాథ అంతా ఒక్కమారుగా తన ఎదుట కనిపించగానే మేనార్డ్ కెంతో ఆశ్చర్యం కలిగింది. అయితే ఇప్పు డా పాత కథ అంతా వేరొక విధంగా అంతం కాబోతున్నది.

అంతలోనే ఇనుము ఖంగుమని మారు మ్రోగినట్టుగా ఏమాత్రము భావోద్వేగచ్ఛాయ లేకుండా లేడీ కంఠస్వరం సుస్థిరంగా, నిశ్చలంగా ప్రతిధ్వనించింది.

"నేను నీతో రాను!"

ఆమె ఒక్కమారుగా తాను చెప్పవలిసినదంతా చెప్పివేసింది. అంతలోనే గంటలు కొట్టిన ధ్వని వినిపించింది. ఒకటి, రెండు, మూడు, నాలుగుమారు లాగంటలు వినిపించాయి. తెరచాటునుండి స్టర్క్ మేనార్డ్ ముమ్మందుకు రావడం లేడీ కనుదోయి పైకెత్తి గమనించింది. అతని చేతి పిస్తోలు గురి ఎన్నడు తప్పదు. అందుచేత కంగారుపడి లేడీని చంపివేసే అవకాశ మేమాత్రము లేదు! అయితే అతని జాగ్రత్తలో అత డున్నాడు.

విపరీతమయిన భావావేశంతో ఊగిపోతున్నా అత్యద్భుతమయిన ఆత్మ నిగ్రహంతో ఆమె అలాగే నిలుచున్నది. అంతేగాని ఆవంతయినా పెదవి కదపలేదు! ఎక్కడ చెక్కు చెదరలేదు! కాని భయంకరమయిన సూచనతో దీనాతి దీనమయిన విజ్ఞప్తి లేడీ కనుదోయిలో కదలాడింది. అది తన జీవితంకోసం చేసిన ఆక్రందన! వెనువెంటనే పారమార్చి వెయ్యవలిసిందని స్టర్క్ కొక ఆజ్ఞ!

ఘోరమయిన ఆపద విరుచుకు పడబోతున్న ఆ నూతన వ్యక్తి గడియారం వైపే చూస్తున్నాడు. అంతేగాని ఆమె వైపు చూడడం లేదు. తన వెనకనే ఉండి ఒక్క మారుగా మీదికి విరుచుకు పడబోతున్న ఆపాయం సంగతి అతడే ఆలోచించడం లేదు! ఐదవ గంట

(తరువాయి 60 వ పేజీలో)

# ఎనిమిది గంటలు

(13 వ పేజీ తరువాయి)

కొట్టగానే అత డొక్కమారు గడియారం వైపు చూశాడు. అంతే! తేటగా ఉన్న అతని నేత్రా లొక్కమారుగా విశ్వల క్రౌర్యంతో కేవలం పాశవిక నయనాలై తరళించాయి. ఆ నూతన వ్యక్తి వేలితో మీట నొక్కాడు.

"అయిపోయింది!" అరిచా డా కొత్త వ్యక్తి. అతడలా గంటూండగానే స్టర్జ్ మేనార్డ్ తన పిస్తోలు పేల్చాడు. ఆ పేలుడు వల్ల అంతట అలుముకున్న పొగతో నిండిన ఆ గది ప్రతిధ్వనించింది. ఆ పొగ తొలగిపోగానే ఆ వినూతన వ్యక్తి తివాసీమీద బోరా పడి ఉన్నటు కనబడింది. తాను చంపివెయ్యా లనుకున్న రెనీ పాదాల మీదే అతని శిరస్సు పడి ఉన్నది! అక్కడ పడి ఉన్న ఆ వ్యక్తి అనుకున్నట్టుగానే మెట్లమీద పరుగుల సవ్వడితో పనిమనిషి రాచెల్ ఆ గదిలో ప్రవేశించింది.

ఆమె లోపలికి వచ్చేవరకు గజగజ వణికిపోతున్నది. కాని తివాసీ మీద బోర్లా పడి ఉన్న ఆ కొత్త వ్యక్తిని చూడగానే క్షణంసే పాలోచించింది. గుండె దిటవు తెచ్చుకుని, సన్నగా నవ్వి, ఫ్రెంచి భాషలో ముక్తసరిగా అన్నది. "మన మీ శవం వెంటనే పొగ మంచులోకి తీసుకు పోవాలి."

స్టర్జ్ మేనార్డ్, ఆమె ఒకే నిశ్చయంతో ఆ శవం దగ్గిరికి వెళ్లారు.

ఆపైన రెనీ కంగారుగా స్టర్జ్ దగ్గిరికి పరిగెత్తి, అతని భుజం మీద చెయ్యివేసి ఆ గదిలోనించి బయటికి నెట్టివేస్తూ హెచ్చరించింది. "ఆ సంగతి నేను చూసుకుంటానులే!" అని చెప్పి ఆయాస పడుతూ, "ముందు నీవు ఇక్కడినించి వెళ్లిపో!" అని బలవంత పెట్టింది.

చిరునవ్వుతో అత డామెవైపు తిరిగాడు. అంతలోనే ఆమె తిరిగి హెచ్చరించింది:

"నీవు తక్షణమే ఇక్కడినించి వెళ్లి పోవాలి, మేనార్డ్! నాకోసం చెబుతున్నాను. ఇక ఈ ఇంట కనబడకు! రాచెల్ కాక ఇంకెవ్వరయినా పిస్తోలు పేల్చిన ధ్వని విని ఉంటారు!"

కాని మేనార్డ్ ఆమె రెండు చేతులు పట్టుకుని నెగడి దగ్గరనించి ఇవతలికి తీసుకువచ్చి, ఒక కుర్చీలో కూర్చో బెట్టాడు.

"ఆలస్యం అయిపోతూంది" అన్నది రాచెల్ తిరిగి.

"కొంచెం ఆలస్యం కావడమే మంచిది. ఆ విధి కింకొక పది నిమిషాల వ్యవధి ఇద్దాము" అన్నాడు మేనార్డ్.

రాచెల్ అంగీకార సూచకంగా తల పంకించింది. శవం దగ్గిరికి వెళ్ళి తన రొమ్ముమీది గుడ్డతో జాగ్రత్తగా గాయానికి కట్టుకట్టింది. మిగిలిన వారిద్దరు ఊపిరి సవ్వడి కూడా వినబడనీయని నిశ్చలతతో ఆ వ్యవహారం పరికించారు. ఒక వేళ ఎవ్వరయినా పేలుడు సవ్వడి విని, అకస్మాత్తుగా లోపలికి వస్తే తా నివ్వవలసిన సమాధానాలను గురించి ఆలోచిస్తున్నాడు మేనార్డ్. అయితే, నిశ్శబ్దంతోపాటు మిక్కిలి దట్టమయిన పొగమంచు ఆ పరిసరంలో అంతట చిక్కగా అలముకున్నది.

ఆ ముగ్గురు ఆ శవాన్ని పట్టుకుని పైకెత్తారు.

"దీన్ని మనం చాలా జాగ్రత్తగా మోసుకు వెళ్లాలి. ఒకవేళ ఎవరయినా మనల్ని చూడడమే తటస్థిస్తే, తప్పతాగి పడి ఉన్న మనిషిని ఇంటికి మోసుకు వెడుతున్నా మన్న మాట! రక్తపుచుక్క లొక్కొక్కటే వరసగా పడిన జాడ లేమాత్రము ఎక్కడ కనబడకూడదు!" అన్నాడు స్టర్జ్ మేనార్డ్.

ఎక్కడో విదేశాలలో నివసిస్తూ అక్కడికి వచ్చిన ఆ నూతన వ్యక్తిని, ఆ ముగ్గురు బాగా దట్టంగా ఉన్న ఆంగ్ల దేశపు పొగమంచులోకి మోసుకు పోయారు. అతడు మరణించిన భవంతికి చాలా దూరంలో ఒక రోడ్డు మీద విడిచి పెట్టారు. ఇక ఆ హత్యకు సంబంధించిన రెండే రెండు వస్తువులు ఇంటివద్ద మిగిలి ఉన్నాయి. వాటిలో ఒకటి రగ్గు, రెండవది పనిమనిషి రొమ్ము మీది గుడ్డ. ఆ ఇద్దరితోబాటు ఇంటికి తిరిగి రాగానే రాచెల్, "ఈ రెండిటిని నేను పూర్తిగా కాల్చివేస్తాను. ఇదిగో, మేడమ్ గదిలోనించి రగ్గు పట్టుకు వస్తాను" అని చెప్పింది. ఆపైన చాలా సరళి ధోరణిలో, "మీ రిద్దరు కలిసి భోజనం చెయ్య వచ్చును" అని ముగించింది.

రెనీ వణికిపోతూ స్టర్జ్ కేసి చూసింది. వెంటనే అతడందుకున్నాడు:

"ఆ శవం సంగతి నలుగురికి తెలిసే వరకు నే నిక్కడే ఉండిపోతాను, ఇదాలీ! ఇంక మన మిద్దరము ఎవ్వరు వేరుచెయ్య లేనంతగా శాశ్వతంగా నేకసించాము" అన్నాడు. అంతవరకు నిషిదంగా ఉండి పోయిన "ఇదాలీ" అన్న పేరు గట్టిగా ఒత్తిపలకగానే అతని కళ్లల్లో ఆమె కాదనడాని కేమాత్రము సాహసించలేని ఒక కొంగ్రొత్త చూపు పొడకట్టింది.

రెనీ ఆ రాత్రి తన గదిలోకి వెళ్ళి పోయిన తరవాత స్టర్జ్ నెగడి వద్ద కూర్చున్నాడు. జరగవలసిన ఒక విషాదాంత సంఘటన జరగకుండా, వేరొక విషాదాంత సంఘటన సంభవించిన సంగతి తాను రెనీకి చెప్పనేలేదని గుర్తు చేసుకున్నాడు. ఆపైన స్టర్జ్ ఆమె గదిలోకి వెళ్లగానే రెనీ బాగా కంగారు పడుతూ అతనిని సమీపించి, గాఢంగా కౌగలించుకున్నది.

"స్టర్జ్! స్టర్జ్! అదృష్టవశాత్తు ని విక్కడికి వచ్చావుకాని, లేకపోతే నేని పాటికి ఈ భగవానుని సుందర ప్రపంచం నుండి, నీ నుండి వేరుపడి మరణించి ఉందును కాదూ!" అని తన సంతోషం గొంతెత్తి వెల్లడించింది.

'అదృష్టమేమిటి? ఈ సృష్టిలో అదృష్టమన్నది లేనేలేదు!' అనుకున్నాడు మేనార్డ్.

అయితే, దైవికంగా తన కా హెచ్చరిక చేసినవా రెవరు? రివాల్వర్ తన చేతిలో పెట్టినవారు, తన చేత ఆ విధంగా సంహార ధర్మం నిర్వర్తింపజేసిన వారు ఎవ్వరు? సరిగా సమాయానికి ఇమోజన్ లేచి వెళ్లిపోయేటట్టు చేసిన వారెవ్వరు? ఆ డ్రాయింగ్ రూములో రివాల్వర్ పేల్చినవారెవ్వరు? తన లోలోపల ఉన్న భగవానుడా? లేక బాహ్య పరిసరంలో ఉన్న భగవానుడా? ప్రాచ్య దేశస్థులు మానవునిలో పరమేశ్వరుడు ఉన్నాడని అంటున్నారు. బహుశః తనలోని దైవం ఆ పరమేశ్వరుడే అయి ఉండచ్చును.

ఆ సమయంలో గడిచిన దంతా క్రమక్రమంగా అతని స్మృతిపథంలో సాక్షాత్కరించింది. భయంకరములయిన ఆ భావోద్వేగాలు, లోలోపలినించి పైపై కుబికిన ఆ పట్టరాని పగ, సంహారంలో గల ఉద్వేగానందాలు తిరిగి అతని హృదయంలో స్ఫురించాయి. నిండుజీవంతో ఉన్న ఒక వ్యక్తి అలాగే నేలమీదపడి మరణించాడు. అతడిక బ్రతికి బట్ట కట్టలేడు! ఆ తలపోత ఆనందమయమై, ఒక గేయంలా అతని నాడీమండలంలో ప్రవహించింది. అతని కా సమయంలో రెనీ కన్నులలో మెరిసిన ఆజ్ఞ కూడా జ్ఞప్తికి వచ్చింది. మానవునిలో భగవానుడున్నాడా? అయితే మిగిలిన మానవులలో, తనలో, ఆమెలో, అణిగిమణిగి ఉన్న పరమేశ్వరుడు హంతకుడా?

'అలాగ ఆలోచించడం అంటే చాలా లోతుగా, విచిత్రంగా ఆలోచించడ మన్న మాట! కాని ఆ భగవాను డీ ప్రపంచం చాలా ఆశ్చర్యకరంగా సృజించాడు' అని విశ్వసించుకున్నాడు స్టర్జ్ మేనార్డ్.

ఆపైన ఆ జర్మన్ ఆధ్యాత్మిక వేత్తను గురించి, తను భవిష్యజ్జీవిత మార్గం దుఃఖాంతం కాబోయే తరుణంలో విచిత్రంగా ధ్వనించిన గడియారం గంటల సవ్వడి వల్ల అక్కడికి తన రాకను గురించి అత డామె కెరిగించాడు. అటు పిమ్మట మానవునిలో అణిగి మణిగి ఉన్న పిశాచాన్ని గురించి కూడా వివరించాడు.

అయితే దాని సంగతి అతనికన్న ఆమెకే ఎక్కువగా అవగత మయింది! ★

## విశ్రాంతి

ఫొటో — జి. వి. రత్నం (కాకినాడ-1)

